# హెయిర్ సెలూన్ యజమాని అనుమానాస్పద మృతి

**శంకర్‌పల్లి, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
ఓ యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవేలిగూడ సమీపంలో గురువారం ఉదయం వెలుగు చూసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహేష్ (26) స్థానికంగా హెయిర్ సెలూన్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతడు కవేలిగూడ సమీపంలో హత్యకు గురయ్యాడు. గురువారం తెల్లవారుజామున రామంజపూర్ గ్రామానికి చెందిన ఓ నాయకుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఇన్స్పెక్టర్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితోపాటుగా ఘటనాస్థలానికి చేరుకొన్నారు. యువకుడి మెడపై కత్తిపోట్లు ఉన్నాయని, వివాహేతర సంబంధం నేపథ్యంలోనే మహేష్ హత్యకు గురయ్యాడని స్థానికులు అనుమానిస్తున్నారు. మాట్లాడుకుందామని అతడిని పిలిచి హత్యచేసారన్న అనుమానం వ్యక్తంచేస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసును అన్నికోణాల్లో దర్యాప్తుచేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# అదృశ్యమైన వ్యక్తి..
## నందిగామలో శవమై కనిపించాడు

**నందిగామ, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
షాద్‌నగర్‌లో ఈ నెల 20 వ తేదీన అదృశ్యమైన శరత్(48) నందిగామలో శవమై కనిపించాడు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన శరత్‌కు చిన్నప్పటినుండి ఫిట్స్, మానసిక వ్యాధితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 20వ తేదీన సాయంత్రం ఇంటినుండి బయటకువెళ్లిన శరత్ కనిపించక పోవడంతో కుటుంబ సభ్యులు షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నందిగామ మండలంలోని హెచ్‌బిఎల్ కంపెనీ వెనుకభాగంలో ఉన్న లక్ష్మీ ౖ జ్యువెలర్స్ వెంచర్లో శరత్ శవమై పడి ఉండగా స్థానికులు గుర్తించి నట్లు నందిగామ ఎస్ఐ దేవరాజు తెలిపారు. ఫిట్స్‌కు తోడు ఎముకలు కొరికే చలి కూడ శరత్ మరణానికి కారణమై ఉండొచ్చని ఎస్ఐ తెలిపారు. మృతుని తమ్ముడు నక్కల నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవరాజ్ తెలిపారు.

# అట్టహాసంగా క్రిస్మస్ వేడుకలు
**-క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి**



క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త, వికారాబాద్-తాండూరు జిల్లా ప్రతినిధి:**
ఏసుక్రీస్తు ప్రవచనాలు ఆచరణీయమని ప్రముఖులు ఉద్బోధించారు. క్రిస్మస్ వేడుకలు గురువారం జిల్లాలో ఘనంగా జరిగాయి. మెథడిస్ట్, నజరేతు, మిరకల్, గాస్పల్ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్ తాండూరు నియోజక వర్గంలో వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వికారాబాద్, కొడంగల్, పరిగి నియోజక వర్గాలలో పలు చర్చిల్లో ప్రముఖులు సందర్శించి క్రిస్టియన్లకు శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాలలో నిర్వహించిన వీధి నాటకాల ప్రదర్శనకు చక్కటి స్పందన లభించింది.

# క్రిస్మస్ వేడుకల్లో ఒకరికొకరు తాజా..మాజీ ఎమ్మెల్యేలు
**-కేక్ తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్న తాజా, మాజీలు**



క్రిస్మస్ కేక్‌ను తినిపించుకుంటున్న తాజా, మాజీ ఎమ్మెల్యేలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
క్రిస్మస్ సంబురల్లో అరుదైన సన్నివేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లు వికారాబాద్ పట్టణంలోని మెథడిస్టు చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలకు అనుకోకుండా హాజరయ్యారు. దీంతో ఒకరికొకరు ఎదురుపడటంతో ఇరువురు చిరు నవ్వులు చిందిస్తూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు కేక్ తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాజకీయంగా వారిద్దరి మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంటుంది. ఏ మీడియా సమావేశం నిర్వహించినా ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటారు. క్రిస్మస్ సంబరాల్లో మాత్రం ఎంతో ఆత్మీయంగా పలుకరించుకుని సరదాగా ముచ్చటించుకున్నారు. రాజకీయాలు ఎన్నికలు వరకేనని, ఎన్నికల అనంతరం ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కిషన్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ముత్తహర్ షరీఫ్, బీఆర్ఎస్ నాయకులు శుభప్రద్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌ను కలిసిన మున్సిపల్ కాంగ్రెస్ నూతన కార్యవర్గం

**శామీర్‌పేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ నూతన కార్యవర్గంను ప్రకటించిన సందర్భంగా అధ్యక్షులు తుంకి రమేశ్‌తోపాటు కార్యవర్గం నాయకులు మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. గురువారం ఉదయం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తుంకి రమేశ్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన మున్సిపల్ కాంగ్రెస్ కార్యవర్గంవారు, పలువురు కాంగ్రెస్ నాయకులు వజ్రేశ్‌యాదవ్‌ను కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళతామని వారు అన్నారు. కార్యక్రమంలో ఆ నూతన కార్యవర్గంవారితోపాటు మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, డైరక్టర్ తుంకి బిక్షపతి, బి.రాంరెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది రమేష్ ముదిరాజ్




న్యాయవాది రమేష్‌ముదిరాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మోమిన్‌పేట్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మోమిన్‌పేట మండలం వెల్చాల్ గ్రామానికి చెందిన న్యాయవాది రమేష్ ముదిరాజ్‌కు కేంద్ర ప్రభుత్వం అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నియమిస్తు ఉత్తర్వులు జారీచేసింది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించేందుకు కేంద్ర న్యాయమంత్రిత్వశాఖ పదవిలో నియమిం చింది. ఈమేరకు తెలంగాణ హైకోర్టు అన్ని జిల్లాల పరిధుల్లో కేంద్ర ప్రభుత్వం తరపున కేసుల ఎ ఆయాకోర్టులలో వాదించేందుకు అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయవాది రమేష్ ముదిరాజ్ గత 20 సంవత్సరాలుగా పలు సివిల్, క్రిమినల్ కేసుల ఎ పరి ష్కరించడానికి కృషి చేశారు. అణగారినవర్గాల ప్రజలకు అండగా న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూనే రాజకీయపరంగా వాళ్ళ హక్కుల ఎ కాపాడటానికి త ను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి స్వగ్రామం వెల్చాల్ గ్రామస్థాయి నుండి మోమిన్‌పేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా విశిష్ట సేవలందించిన రమేష్‌ముదిరాజ్ చేవెళ్ల పార్లమెంట్ లీగల్‌సెల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ నియామ కానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, రాష్ట్ర లీగల్‌సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు, ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్, కర్ణం ప్రహ్లాదరావు, జిల్లా మాజీ అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా గురువారం వికారాబాద్ న్యాయస్థానం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రమేష్‌ముదిరాజ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిషోర్, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వైష్ణవి, సీనియర్ న్యాయవాదులు కుమార్ రెడ్డి, సదానందరావు, లవకుమార్, సంపూర్ణ ఆనంద్, యాదవరెడ్డి, మహమ్మద్ రఫీ, మాధవరెడ్డి, శ్రీనివాసరావు, నారాయణ, ఆనంద్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల పుట్టలు...ఇటుకల బట్టీలు

**-నిబంధనలు బేఖాతరు**
**-ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న వ్యాపారులు**
**-చోద్యం చూస్తున్న వివిధ శాఖల అధికారులు**



ఇటుకలు తయారు చేస్తున్న భరోసాలేని కార్మికులు

**కుల్కచర్ల, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
సాగుభూముల్లో అక్రమార్కులు యథేచ్ఛగా ఇటుకబట్టీలు ఏర్పాటుచేసుకుని కోట్లు సంపాదిస్తున్నారు. నిబ్బంధనలు ఉల్లంఘించి బిహార్, ఒరిస్సా రాష్ట్రం నుంచి ఒప్పందకూలీలను ఏర్పాటు చేసుకుని ఇటుకల తయారీకి పాల్పడుతున్నారు. కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాలు, సమీప గ్రామ పంచాయతీ లైసెన్సులు, జాతీయ రహదారికి దూరంగా ఉండాలన్న నిబంధనలేవీ పాటించడం లేదు. కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఇటుకబట్టీల అక్రమవ్యాపారం జోరుగా సాగుతోంది. పేదరైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారికి కొంత ముట్టజెప్పి ఆసైన్డ్ భూముల్లో ఇటుకల వ్యాపారం సాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం పలుశాఖల అనుమతుల మేరకే వీటిని నిర్వహించాల్సి ఉండగా, వ్యాపారులు గాలికొదిలేస్తున్నారు. ప్రస్తుతం గృహ నిర్మాణాలు ఎక్కువకావడంతో ఇటుకల వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది. మైనింగ్, రెవెన్యూ అధికారులను వ్యాపారులు మచ్చిక చేసుకోవడంతో ఎక్కడపడితే అక్కడ బట్టీలు ఏర్పాడ్డాయి. సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పలువిమర్శలకు తావిస్తోంది. ఎలాంటి రాయల్టీ చెల్లించకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది.

**యథేచ్ఛగా వ్యాపారం..!**
మండలంలోని కుల్కచర్ల, ఘనపూర్, అంతారం, అల్లాపూర్, పటేల్‌చెరువుతాండ, గండిచెరువు శివారులో వ్యవసాయ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా బట్టీలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు వినియోగిస్తే నాలా పన్ను చెలించాల్సి ఉంటుంది. వ్యాపారులు పన్నులు చెల్లింపును పట్టించుకోవడం లేదు. కాలుష్య నియంత్రణ, భూగర్భజల వనరులు, పంచాయతీలు, కార్మికశాఖ, విద్యుత్‌శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అక్రమ వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారు. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ చెరువులు, వాగులు, ప్రభుత్వ స్థలాల నుంచి ఇటుకలకు అవసరమైన మట్టిని సేకరిస్తున్నారు. ప్రభూత్వానికి ఎలాంటి రాయల్టీ చెల్లించడం లేదు. నిబంధనల ప్రకారం ఒక క్యూబిక్ మీటర్ మట్టిని తవ్వితే రాయల్టీ కింద రూ.42 చెల్లించాల్సి ఉంటుంది. లక్ష ఇటుకలు తయారు చేస్తే రూ.6వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది. మండలవ్యాప్తంగా ప్రతియేడాది సుమారు 5 లక్షలకు పైగా క్యూబిక్‌మీటర్ల మట్టిని తవ్వుతున్నారన్న అంచానాలున్నాయి. దీంతో పాటు అటవీ ప్రాంతం నుంచి కట్టెలను సేకరించి ఇటుకలను కాల్చడానికి వినియోగిస్తున్నారు.

**కార్మికులకు దక్కని భరోసా..!**
ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులకు ఎలాంటి భరోసా లేకుండా పోయింది. ఒరిస్సా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి తక్కువ డబ్బులకు తీసుకువచ్చి పనిచేయించుకుంటున్నారు. ముందుగా కొంతడబ్బు వారికి అడ్వాన్సుగా ఎరవేసి, తక్కువ రూపాయలకు తీసుకువచ్చి పనిచేయించుకుంటున్నారు. ప్రభుత్వ నిబ్బంధనల ప్రకారం పనిచేసే ప్రతి కార్మికుడికి, కార్మికురాలికి బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీయాలి. కార్మికులు ఎక్కడైతే పని చేస్తారో, అక్కడ రేకులతో షెడ్డునిర్మాణం, స్నానం చేయడానికి బాత్రూమ్ తాత్కాలికంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కార్మికుల పిల్లలు చదువుకు దూరంకాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వారానికి ఒక్కసారి ఖర్చులకోసం డబ్బులు ఇవాల్సి ఉంటుంది. కాని అలాంటివి ఇక్కడి వ్యాపారులకు పట్టవు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇటుకబట్టీల వ్యాపారంపై అధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నదని ప్రజలు కోరుతున్నారు.

**పూర్తి వివరాలు తెలుసుకుంటాం-తహసీల్దార్...**
తమ పరిధిలోని ఏ ప్రాంతంలో అయినా ఇటుక బట్టీలు ఎక్కడెక్కడ ఉన్నయో తెలుసుకుంటాం. అనుమతులు ఎవ్వరికీ ఇవ్వలేదు. పూర్తి స్థాయిలో తెలుసుకుని చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ చక్రవర్తి వివరణ ఇచ్చారు.

# కమ్మ జాతి కోసం.. సమైక్యవేదిక బలోపేతం..

**-షాద్‌నగర్‌లో కమ్మ సమైక్యవేదిక ఆవిర్భావం..**
**-రాష్ట మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన సభ్యులు..**

**షాద్‌నగర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
నిరంతర సేవా కార్యక్రమాల ద్వారా నిత్యం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే కమ్మ జాతి కోసం సమైక్యవేదికను బలోపేతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. షాద్‌నగర్ పట్టణంలో కమ్మ సమైక్యవేదిక డివిజన్ కమిటీని నూతనంగా ఏర్పాటుచేసిన సభ్యులు గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలుసుకున్నారు.

ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కమిటీలో అధ్యక్షుడిగా మండల సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా మాకినేని వెంకటనారాయణ, కోశాధికారిగా కాపా వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడిగా మదమంచి ఆనందరావు, కాపా రామారావు, సహకారదర్శులుగా అమర్నాథ్, నువ్వుల శ్రీనివాసరావు, బండ్ల శివ నాగమల్లేశ్వరరావులు ఎన్నికయ్యారు. వైకుంఠ సాంబశివరావు, ఈదర సత్యనారాయణ, మందవ హనుమంతరావు, మధు, నరేష్ తదితరులు పాల్గొనటం జరిగింది.

## కమ్మ జాతికి వన్నె తేవాలి...
**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

మంత్రి తుమ్మల నూతనంగా ఎన్నికైన కమ్మ సమైక్యవేదిక కమ్మ జాతికి పేరు తెచ్చేలా ముందుకు సాగాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సమైక్యవేదిక బలోపేతం కావాలని, ప్రతి ఒక్కరికి అండగా నిలవాలని సూచించారు. కమ్మజాతి ఔన్నత్యం, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కమ్మ జాతి నిరంతరం ప్రజలకు సాయం అందించే జాతిగానే ఉంటుందని అదే మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. నూతన కమిటీకి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. కమ్మ సంఘాల సమాఖ్య తెలంగాణ అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్ రావు, ప్రధాన కార్యదర్శి గంగావరపు రామకృష్ణ, కోశాధికారి కండపునేని రత్నాకర్‌రావు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గొడవ విషయంలో ముగ్గురికి 14రోజుల రిమాండ్
**-ఎస్ఐ శంకర్**

**పెద్దేముల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
గొడవ విషయంలో ముగ్గురు నిందితులకు 14 రోజుల పాటు రిమాండ్ విధించిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం జనగాం గ్రామానికి చెందిన కుంటిగల్ల అనంతయ్యతో అదే గ్రామానికి చెందిన కర్రె దస్థప్ప, కర్రి యేసప్ప, కర్రె ఎల్లప్పలు గొడవ పడ్డారు. ఇట్టి విషయాన్ని కుంటిగల్ల అనంతయ్య పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు కర్రె దస్థప్ప ఏ1, కర్రి యేసప్ప ఏ2, కర్రె ఎల్లప్ప ఏ3లను అరెస్టు చేసి గురువారం కోర్టుకు హాజరు పరిచారు. న్యాయస్థానం నిందితులకు 14 రోజుల పాటు రిమాండ్ విధించగా వారిని జైలుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యుత్ ఘాతంతో పాడి ఆవు మృతి
**-జీవనోపాధిని కోల్పోయిన రైతు జంగయ్య**

**కేశంపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
కేశంపేట మండల పరిధిలోని పోమాల్‌పల్లిగ్రామంలో నిదురం జంగయ్యకు చెందిన ఆవు గురువారంసాయంత్రం విద్యుత్ ఘాతంతో మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. మేత కోసం వెళ్లిన ఆవుకు ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌వైర్ తగలడంతో కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిందట్లు రైతు తెలిపారు. విద్యుత్ వైర్లు తెగి కిందకు పడి ఉన్నాయని, అందులోను ట్రాన్స్ఫర్మర్‌కు కంచె లేకపోవడం వల్లనే ఈ ఘటన జరిగి ఉంటుందని, మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.60వేల వరకు ఉంటుందని రైతు తెలిపాడు. పాడిపై ఆధారపడి జీవిస్తూ జీవనం కొనసాగిస్తున్న రైతుకుటుంబం నిరుపేద కుటుంబమని, ఆవు మృతిచెందడంతో రైతు జీవనోపాధి కోల్పోయాడని, ప్రభుత్వం వెంటనే స్పందించి తనకు ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని రైతు ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.



మృతి చెందిన పాడి ఆవు

# లెక్కలు తేల్చాల్సిందే..

**-సమర్పణకు 45 రోజుల గడువు**
**-పంచాయతీ ఎన్నికల ఖర్చు చెప్పకుంటే అనర్హత వేటు**

**రంగారెడ్డిఅర్బన్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు నామినేషన్ వేసిన నాటి నుంచి పోలింగ్ ముగిసే వరకు ఎన్నికల్లో ఎంతడబ్బు ఖర్చు చేశారో వివరాలు తప్పనిసరిగా ఇవ్వాల్సిందే. లేదంటే ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం చర్యలుంటాయని సంబంధిత అధికారులు అంటున్నారు. గెలిచిన సర్పంచ్, వార్డుసభ్యులు బాధ్యతలు చేపట్టారు. ఓడిన వారు ఓటమికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు. పోటీచేసిన ప్రతి ఒక్క అభ్యర్థి ఎన్నికల్లో పెట్టిన ఖర్చు లెక్కలను బిల్లులతో సహా ఎన్నికల ప్రక్రియ ముగిసినప్పటి నుంచి 45రోజుల్లోగా చూపించాల్సిందేనని నిబంధనలు వెల్లడి స్తున్నాయి. జిల్లాలో 26 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా, 504 గ్రామ పంచాయతీలు, 4128 వార్డులకు ఈనెలలో మూడువిడతలుగా ఎన్నికలు నిర్వహించారు. షాద్‌నగర్ అసెంబ్లీ నియోజక వర్గాల్లోని 6మండలలతోపాటు శంషాబాద్ మండలంలో ఈనెల 11వ తేదీన, చేవెళ్ల నియోజక వర్గంలోని 4మండలాలు, కల్వకుర్తి నియోజకవర్గంలో 3మండలాలు ఈనెల 14వ తేదీన, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలోని 4మండలాలు మహేశ్వరం, కందుకూరు, మాడ్గుల మండలాలలో ఈనెల 17వ తేదీన ఎన్నికలు జరిగాయి. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పోలింగ్ తేదీకి నిర్ణీత రోజుల ముందు ఆయా మండలాల్లో ప్రారంభమైంది. దీని ప్రకారం పోలింగ్ ముగిసిన 15 రోజుల్లోగా లెక్కలు సమర్పించాల్సి ఉంటుంది. జిల్లాలోని 531 సర్పంచ్ స్థానాలకు గాను 29స్థానాలు, ఇందులో మొదటివిడతలో 6, రెండోవిడతలో 13, మూడోవిడతలో 10 సర్పంచ్‌స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. జిల్లాలో 4650 వార్డులకుగాను 522వార్డులు, ఇందులో మొదటివిడతలో 142, రెండోవిడతలో 190, మూడోవిడతలో 190వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగతావాటికి 1949మంది సర్పంచ్ అభ్యర్థులు, 11339మంది వార్డు పదవులకు పోటీ చేశారు. వీరంతా ఎన్నికలఖర్చులు చెప్పాల్సిందే.

**నిబంధనలివే..**
పెరుగుతున్న ఎన్నికల వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీచేసే అభ్యర్థుల ఖర్చును కూడా ఎన్నికల సంఘం నిర్ణయించింది. అభ్యర్థులు బ్యాంక్ ఖాతానుంచే వ్యయం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు 5వేల జనాభా పైబడిన పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితిని రూ.45 రోజుల్లోగా లెక్కలు సమర్పించాలి. నామినేషన్ వేసిన తేదీనుంచి పోలింగ్ ప్రక్రియవరకు ఖర్చుచేసిన మొత్తానికి సంబంధించిన పూర్తివివరాలను 45రోజుల్లోగా మండలపరిషత్ కార్యాలయంలో సమర్పించాలి. నూతన పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం తాము చేసిన ఎన్నికల వ్యయాన్ని సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు గడువులోగా సమర్పించకపోతే చట్టం ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. గెలిచిన అభ్యర్థులు లెక్కలు చూపకుంటే అనర్హత వేటుకు గురవుతారు. అంతేకాకుండా ఆరేళ్లపాటు ఏ ఎన్నికల్లో పోటీచేయడానికి అవకాశం ఉండదు.

**వాస్తవ లెక్కలు సమర్పించేనా..**
ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ వ్యయపరిమితిని విధించింది. అయితే అభ్యర్థులు మాత్రం ఇష్టారాజ్యంగా ఖర్చుచేశారనే ఆరోపణలున్నాయి. అయిదు వేలకు పైగా జనాభా ఉన్న పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులు రూ.2.50 లక్షలు, వార్డు అభ్యర్థులు రూ.50 వేలు ఖర్చు చేయాల్సి ఉండగా, రూ.50లక్షల నుంచి రూ.కోటికి పైగా ఖర్చుచేసినట్లు చర్చలు చోటుచేసుకుంటున్నాయి. అధికారయంత్రాంగం కళ్లుగప్పి వ్యయంచేశారన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఏమేరకు ఖర్చుల వివరాలు చూపుతారో వేచి చూడాల్సిందే.

# రాజీవ్ కాలనీలో దారుణం
## తండ్రి, కొడుకులపై ఓ వ్యక్తి కత్తితో దాడి
## తండ్రి మృతి, కొడుకుకు గాయాలు

**తాండూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులోని రాజీవ్‌కాలనీ సమీపంలో దారుణం చోటుచేసుకుంది. ఓ యువకుడు కత్తితో స్నేహతుడిని చంపేందుకు యత్నించగా.. అడ్డు వచ్చిన మరో వ్యక్తితోపాటు అతడి కొడుకుపై ఆదే కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో తండ్రి మృతి చెందగా కొడుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన తాండూరులో తీవ్ర కలకలం రేపింది. ఇందకు సంబందించి బాధిత కుటుంబీకులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు మండలం ఖాంజాపూర్ గ్రామానికి చెందిన గోపాల్, తాండూరు పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన కిట్టుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. గోపాల్, కిట్టును చంపాలని పథకం వేసుకున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం గోపాల్ తనవెంట తెచ్చుకున్న కత్తితో రాజీవ్‌కాలనీ సమీపంలో ఉన్న కిట్టుపై తన స్నేహితులతో కలిసి దాడి చేసేందుకు యత్నించాడు. గమనించిన కిట్టు వెంటనే పరుగులు తీసి కాలనీ సమీపంలోని నూర్ హైమద్‌కు చెందిన చికెన్ సెంటర్‌లోకి దూరి షెట్టర్ వేసుకున్నాడు. లోపలికి వెళ్లేందుకు యత్నించిన గోపాల్‌ను నూర్ హైమద్ అడ్డుకోవడంతో అదే కోపంలో కత్తితో నూర్ హైమద్‌పై దాడికి పాల్పడ్డాడు. కత్తిపోట్లకు గురైన నూర్ హైమద్ తీవ్రంగా గాయపడ్డాడు. అక్కడే ఉన్న కుమారుడు అబ్దుల్ గోపాల్‌ను నిలదీయడంతో అతనిపై కూడా దాడికి యత్నించాడు. వెంటనే స్థానికులు అక్కడికి చేరుకోవడంతో గోపాల్ అక్కడి నుండి పరారయ్యాడు. స్థానికులు తండ్రీకుమారులను తాండూరు పట్టణంలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. నూర్ హైమద్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వైద్యులు హైదరాబాద్‌కు రెఫర్ చేశారు.

అయితే నూర్ హైమద్‌ను హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. ప్రస్తుతం ఆయన కొడుకు అబ్దుల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య ఆసుపత్రికి చేరుకొని బాధితుల నుండి వివరాలు సేకరించారు.

## ప్రజా సేవలో.. కొమ్ము కృష్ణ..!

-వార్డుల్లో బోరు మోటర్ల, అండర్ డ్రైనేజీ పునరుద్ధరణ



అండర్‌డ్రైనేజ్ పనులను చేయిస్తున్న సర్పంచ్ కొమ్ము కృష్ణ తదితరులు

**నందిగామ, డిసెంబర్25, ప్రభాతవార్త:**
నందిగామ మండల కేంద్రంలో 9,2వ వార్డుల్లో సర్పంచ్ కొమ్ము కృష్ణ అండర్ డ్రైనేజీ, బోరు మోటర్ల మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. ఆయా కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేస్తూ ప్రగతికి బాటలు వేస్తున్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఎఎంసి డైరెక్టర్ సి.నర్సింలు, ఉప సర్పంచ్ వెంకటేష్‌గౌడ్, వార్డుసభ్యులు బొమ్మగళ్ల నర్సింలు, కావలి నర్సింలు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు, ఎర్రగారి రమేష్, చింఛోటి శివ తదితరులు ఉన్నారు.

## పాలకులుగా కాకుండా సేవకులుగా పని చేయండి

-ముదిరాజ్ సంఘం రాష్ట్ర కన్వీనర్ అర్జున్



ప్రజా ప్రతినిధులను సన్మానిస్తున్న కన్వీనర్ అర్జున్

**నందిగామ, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
నందిగామ మండలంలో కొత్తగా గెలుపొందిన సర్పంచులు వెంచర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్, నర్సప్పగూడ సర్పంచ్ రాజేశ్వరి భర్త శ్రీనివాస్, రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ తనయుడు గోవు రవికుమార్‌లను గురువారం ముదిరాజ్‌సంఘం రాష్ట్ర కన్వీనర్ అర్జున్ సన్మానించారు. ఆయాగ్రామాల ప్రజలు ఎంతోనమ్మకంతో ఓటువేసి గెలిపించారు. ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకమైన పాలనతో అభివృద్ధికి పాటుపడాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో సన్మానించినవారిలో మైనార్టీ నాయకుడు జహారుద్దీన్, ఎమ్మార్పీఎస్ నాయకుడు చెన్నాగళ్ల శ్రావణ్‌కుమార్, పాలమకుల పెంటయ్యగౌడ్, అప్పరెడ్డిగూడ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతకు ప్రతిరూపం అటల్ బిహారి వాజ్‌పేయి

-బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాదరావు

**కుల్కచర్ల, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
నిబద్ధతకు ప్రతిరూపం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాదరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ సర్పంచ్ వార్వల ఆంజిలయ్య, ఉపసర్పంచ్ విజయ్‌కుమార్, స్థానిక నాయకులతో వాజ్‌పేయి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పిఎస్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్‌గౌడ్, సీనియర్‌నాయకులు హరికృష్ణ, దిశాకమిటీ మెంబర్ జానకిరామ్‌చౌహాన్, గాదే మహిపాల్, సురేందర్, ఆంజిలయ్య, రాంచంద్రయ్య, వినోద్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులుగా అన్నాచెల్లెలు



అన్నాచెల్లెళ్లను సన్మానించి శుభాకాక్షలు తెలుపున్న నేతలు

**చౌడపూర్ డిసెంబరు 25, ప్రభాతవార్త:**
గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి ఆశోక్‌కుమార్ అన్నారు. మండలపరిధిలోని వాల్యనాయక్‌తాండకు చెందిన నరసిహనాయక్ ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఆయన సోదరి కవిత సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం హనిమ్యా నాయక్‌తండలో కాంగ్రెస్‌పార్టీనుంచి సర్పంచ్‌గా గెలుపొందారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి ఆశోక్‌కుమారె సినియర్ నాయకులు శివశంకర్‌తో కలిసి అన్న, చెల్లెలు సర్పంచులను సన్మానించి శుభాకాక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పచ్ రాగ్యా నాయక్, శ్రావణ్‌కుమార్, మోతిలాల్, వినయ్ పాల్గొన్నారు.

## అన్నోజిగూడలో అటల్‌జీ జయంతి వేడుకలు



అటల్‌జీ చిత్రపటానికి వేడుకలు జరుపుకున్న బిజెపి కార్యకర్తలు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
పోచారం సర్కిల్ అన్నోజిగూడలో స్వర్గీయ మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్‌పాయ్ 101 వ జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పోచారం సర్కిల్ బిజెపి అధ్యక్షుడు నానావత్ సురేశ్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్కృతి టౌన్‌షిప్ చౌరాస్తా వద్ద వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సురేశ్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షుడు గొంగళ్ల మహేశ్ కురుమ, జిల్లా ఉపాధ్యక్షుడు గొంగళ్ల బాలేశ్‌కురుమ, నాయకులు పత్తెపు పాండురాజు, కిషన్‌నాయక్, గిరి, కనకచారి, కె.మల్లేశ్, రవి, వేణు, నూతన్‌మిశ్రా, విజయ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో ఘనంగా వాజ్‌పేయి జయంతి

-ప్రధానిగా 5సంవత్సరాల పదవీకాలంలో 16వేలకిమీ హైవేల నిర్మాణం

**షాద్‌నగర్ టౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి పేరు చెప్పగానే ప్రపంచదేశాలలో ఉన్న అందరి ముఖం పై చిరునవ్వు కనిపిస్తుంది. ఎందుకంటే ప్రతిపక్షాలను సైతం తన వాక్చాతుర్యంతో ఆకట్టుకున్న మహనీయుడు అటల్జీ. సుమారు 4దశాబ్దాల కాలం పాటు ఉత్తమ పార్లమెంటేరియన్‌గా భారతదేశం న్యూక్లియర్ దేశంగా ఎదగడానికి పోక్రాన్ అణుపరీక్షలు నిర్వహించి ప్రత్యర్థులకు చెమటలు పట్టించిన నేతగా అటల్జీ చరిత్రపుటలలో చిరస్థాయిగా మిగిలిపోయారని అన్నారు. ఈసందర్భంగా బిజెపినాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న పేషెంట్లకు బ్రెడ్డు, పండ్లను అందించారు. మనోహర్ రెడ్డి, మల్చలం మురళి, చెట్ల వెంకటేష్, వంశీకృష్ణ, అశోక్, మఠం ఋషికేష్, శ్రీనివాస్ చారి, ప్రవీణ్, జె.నరసింహ, రామకృష్ణ, శివశంకర్, వెంకటేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# జీసస్ ప్రవచనాలు అనుసరణీయం



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



పాస్టర్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



మెథొడిస్ట్ చర్చిలో క్రిస్మస్ కేక్ కట్‌చేస్తున్న దృశ్యం



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవిన్‌రెడ్డి



షాబాద్ మండలంలో జరిగిన క్రిస్మస్ వేడుకలు

**మొయినాబాద్‌లో...**

**మొయినాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
లోకరక్షణ కోసమే ఏసుక్రీస్తు జన్మించాడని పాస్టర్ రెవరెండ్ జి.విమల్‌డేవిడ్ అన్నారు. క్రిస్మస్‌పండుగ సందర్భంగా మొయినాబాద్ మున్సిపాలిటీలోని సురంగల్‌లో ఉన్న అబ్రహామ్ వల్లభదాస్ మెమోరియల్ మెథొడిస్ట్ సంఘంలో ఘనంగా క్రిస్మస్‌వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ భక్తులను ఉద్దేశించి వాక్యోపదేశం చేశారు.

**మెథొడిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు...**
సురంగల్ మెథొడిస్ట్ సంఘంలో క్రిస్మస్ సందర్భంగా సురంగల్‌కు చెందిన గడ్డం వెంకట్‌రెడ్డి తన సొంతంగా దాదాపు 80బ్లాంకెట్లను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గడ్డం వెంకట్‌రెడ్డి, చర్చి సెక్రెటరి తిమ్మగళ్ల శేఖర్, ట్రెజర్ చంద్రశేఖర్, బి.శ్రీనివాస్, కొత్తపల్లి విక్రమ్, కమ్మరి యాదగిరిచారి, రామగళ్ల కిష్టయ్య, కర్రోళ్ల సామయ్య, అంత్తయ్య, ధన్‌రాజ్, కన్న, నెమిలిగారి రవి, గోపాల్, ఎర్రోళ్ల అనిల్, రామ్‌చందర్, జంగయ్య, నర్సింహ, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

**నందిగామలో...**

**నందిగామ, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
క్రిస్మస్ సందర్భంగా 7వ వార్డ్ సభ్యుడు శివగల్ల సురేష్ ఇంట్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రార్థనలో పాల్గొని క్రిస్టియన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ సి.నర్సింలు, సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి చంద్రపాల్‌రెడ్డి, వార్డుసభ్యులు శివగల్ల ప్రవీణ్, మమత అగ్గి సురేష్‌గౌడ్, అగ్గి ప్రసాద్, బొమ్మగల నరసింహ, టైలర్ కృష్ణ, నాయకులు సి.కృష్ణ, కుందారం వెంకట్ రెడ్డి, యువనేత బోర్ర ప్రవీణ్‌రెడ్డి, పిట్టల రాములు, అడ్వకేట్ అంజు, పబ్బతి కరుణాకర్, తడకల జంగయ్య, పూర్ణం శ్రీకాంత్, గంగిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో...**

**షాద్‌నగర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
ఫరూక్‌నగర్ మండలం లింగారెడ్డిగూడా పరిధిలోగల ఎఫ్సీఎన్ ఫౌండేషన్‌లోగల అనాథవృద్ధుల మధ్య ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఎఫ్‌సిఎన్ ఫౌండేషన్ చైర్మన్ గీతథామస్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మహమ్మద్ అలీఖాన్‌బాబర్, చెంది తిరుపతిరెడ్డి, బసవమ్మ, లింగారెడ్డిగూడా గ్రామ సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, ఉపసర్పంచ్ అశోక్, ఇబ్రహీం, మల్లేష్‌యాదవ్, వీరేష్ గౌడ్, సీతారాం, తుపాకుల శేఖర్, అంజియాదవ్, బుడ్డ నరసింహ, సుదర్శన్, శీనునాయక్, మహేందర్, శేఖర్, నరసింహ, శ్రీధర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని అన్ని చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**షాబాద్‌లో...**

**షాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
క్రిస్మస్ సందర్భంగా మండలంలోని మరియాపురం, కేశవగూడ, బోనగిరిపల్లి, నాగల్గూడ, షాబాద్, మద్దూర్ తదితరగ్రామాల్లోని ఆయా ప్రార్థనామందిరాల్లో ఏసు ప్రభువు పుట్టినరోజును క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా చర్చిల్లో ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలుచేసి కేకులు కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పాదర్లు, పాస్టర్లు ఏసు క్రీస్తు మార్గనిర్దేశం భక్తులకు తెలియజేశారు.

**కొత్తూరులో...**

**కొత్తూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
కొత్తూరు మున్సిపల్ పరిధిలోని ఫాతిమాపూర్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అల్విన్‌రెడ్డి, దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈవేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు మాజీ ఎంపిపి మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి జగన్‌మోహన్‌రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, పాల్గొని చర్చిలో ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫాదర్ సొల్మన్‌రెడ్డి, మర్రెడ్డి, సాంసంగ్‌రెడ్డి, యాగారెడ్డి, మదీయాస్‌రెడ్డి, బాల్రెడ్డి, ఇన్నారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, రాజారెడ్డి, జోసఫ్ రెడ్డి, చిన్నపరెడ్డి, జైపాల్‌రెడ్డి, ఆరోగ్యరెడ్డి, కౌన్సిలర్స్ సోమ్లానాయక్, గోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బ్యాగరీ యాదయ్య, మాజీ ఎంపిటిసి జంగగళ్ళ కృష్ణయ్య, సర్పంచ్ శ్రీరాములు, ఉపసర్పంచ్ రాములుగౌడ్, వార్డ్ సభ్యులు బోకుల రాజు, నాయకులు బ్యాంక్ సురేష్, శాంసంన్ రెడ్డి, రాజుగౌడ్, లింగంగౌడ్, చిర్ర రాజు, యువనాయకుడు శివ చారి, సాగర్, అనిల్, దయానంద రెడ్డి, ఫాతిమాపూర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## నంది వనపర్తిలో విజయోత్సవ ర్యాలీ



ర్యాలీలోపాల్గొన్న సర్పంచ్ విజయ్‌కుమార్, బిజెపి నేతలు, గ్రామస్థులు

**యాచారం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
సమన్వయంతో సమష్టిగా పనిచేసి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నూతన సర్పంచ్ రాయకంటి విజయ్‌కుమార్ అన్నారు. గురువారం యాచారం మండలపరిధిలోని నందివనపర్తిగ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాయకంటీ విజయ్‌కుమార్ బిజెపి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రైతు అభివృద్ధి కోసం పనిచేస్తూ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తనకు అండగా నిలిచి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోస్‌పల్లి ప్రతాప్, పాండరీ గౌడ్, జలంధర్‌రెడ్డి, కొంగళ్ల వెంకట్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, సంజీవరెడ్డి, నరెడ్ల వెంకట్‌రెడ్డి, జయందర్‌రెడ్డి, గోగిక రమేష్, సైతాన్ కృష్ణ, సామ సంతోష్, వంగూరు మల్లేష్, వంగూరు సాయి, ముక్తాల మురళీకృష్ణ, చేట్టిమల్ల శ్రీకాంత్, సామ రజనీకాంత్, పంది శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## రామానుజ స్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీ శఠగోపముని రామానుజ జీయర్ స్వామి



ఆలయాన్ని సందర్శించిన శ్రీశఠగోపముని రామానుజ జీయర్

**మేడ్చల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**
మేడ్చల్ మండలంలోని గౌడవెల్లిలోని శ్రీరామానుజస్వామి ఆలయాన్ని శఠగోపముని రామానుజజీయర్‌స్వామి సందర్శించి సేవాకాలంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణరెడ్డి, శ్రీరాములుయాదవ్, నరేందర్‌చారీ, సుదర్శన్‌రెడ్డి, జగన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌ముదిరాజ్, నరేందర్‌రెడ్డి, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, నర్సింహరెడ్డి, నవీన్‌చందర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, సింహాలుయాదవ్, కృష్ణయాదవ్, రవిముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రామికవర్గ ప్రజాప్రతినిధులకు ఘనసన్మానం

-గ్రామాలు సుభిక్షంగా ఉంటే దేశం బావుంటుంది!

-పినపాక ప్రభాకర్, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్



మాట్లాడుతున్న పినపాక ప్రభాకర్

**షాద్‌నగర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ నియోజక వర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో శ్రామిక వర్గంనుండి టూవీలర్‌మెకానిక్‌లకు సర్పంచ్‌లుగా, డిప్యూటీ సర్పంచులుగా, వార్డ్‌సభ్యులుగా విజయం సాధించారు. వీరికి టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ అధ్యక్షులు బంటారం సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ హాజరైనారు. ఈసందర్భంగా విజయం సాధించిన ప్రజాప్రతినిధులు నాగులపల్లి సర్పంచ్ అశోక్‌రెడ్డి, శేరిగూడెం డిప్యూటీ సర్పంచ్ మల్లాయగారి గోవర్ధనరెడ్డి, అప్పిరెడ్డిగూడెం డిప్యూటీ సర్పంచ్ ప్రభాకర్, వార్డుమెంబర్‌లు చించోడునుండి యాదగిరి, చౌలపల్లి మహేష్, ఎల్కగూడ విష్ణు, కేశంపేట మహేష్, బాలానగర్ రమేష్‌నాయక్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బంటారం సుధాకర్‌గౌడ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి భాస్కర్, కోశాధికారి రాజేష్, కార్యనిర్వాహక అధ్యక్షులు కుమార్, సత్యం, వహీద్, సాయి, మల్లేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయికి ఘన నివాళి

-మేడ్చల్‌లో శతజయంతి ఉత్సవాలు

**మేడ్చల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు మేడ్చల్‌లో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మేడ్చల్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు నందారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కాలేరు రామోజి వంజరి, రామన్నగారి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త, జిల్లా ప్రధాన కార్యదర్శులు అమరం మోహన్‌రెడ్డి, గోనె శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, జగన్ గౌడ్, కోశాధికారి శ్రీకాంత్, ఎల్లంపేట మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీధర్ ముదిరాజ్, మేడ్చల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు ప్రేందాస్, వంశీ వంజరి, నాయకులు హరిబాబురెడ్డి, శ్రీరాములు, రాగం అర్జున్, నర్సింగ్‌రావు, కొండం అంజనేయులు, సర్వేశ్వర్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, రామచంద్రారెడ్డి,రాఘవరెడ్డి, బాబు రాజు, హేమలతారెడ్డి, పుష్పరెడ్డి, అనిత, కృష్ణప్రియ, లక్ష్మణ్, ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, భరత్, మహేష్, సాయి సంతోష్, అవినాష్‌చారీ, వంశీరెడ్డి,మహేష్, రథన్ రాథోడ్, కేశవరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాజపేయి సేవలు చిరస్మరణీయం



వాజ్‌పేయికి నివాళులర్పిస్తున్న నాయకులు

**షాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
దేశానికి వాజపేయి చేసిన సేవలు చిరస్మరణీయం అని స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి కూతురు మహేందర్ అన్నారు. మాజీ ప్రధానమంత్రి వాజపేయి జయంతిని పురస్కరించుకొని గురువారం షాబాద్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శేఖర్, విజయ్కుమార్, మహేందర్, రమేష్, సంజీవ, గోపాల్, రాకేష్ గణేష్, శివరాజ్, మల్లిఖార్జున్, పెంటయ్య, రవిగౌడ్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
పోచారం సర్కిల్ అన్నోజిగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2026 నూతన సంవత్సర క్యాలేండర్‌ను గురువారం మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆవిష్కరించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి రమేశ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందిరికీ మంచి జరుగాలని అన్నారు. నూతన సంవత్సర క్యాలేండర్‌ను ప్రతియేటా క్రమం తప్పకుండా ముదిరాజ్ సంఘం సభ్యులు ఆవిష్కరించడం మంచి పరిణామమని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు నానావత్ రెడ్యానాయక్, మాజీకౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్‌ముదిరాజ్, ముదిరాజ్ సంఘం సభ్యులు పి.మల్లేశ్, కార్యదర్శి డి.శ్రీనివాస్, కోశాధికారి జవ్వాజీ అశోక్, సహాయ కార్యదర్శి డి.ఆనంద్, డి.రాజశేఖర్, చింతకాయల కృష్ణ, నల్లవెల్లి మురళి, పసులాది కుమార్, నల్లవెల్లి వినోద్, కీర్తిరమేశ్, నీలం సతీశ్, వెల్డింగ్ కృష్ణ, చెంచల శివ, అన్నోజిగూడ బిసి సంఘం నాయకులు యంజాల బాస్కర్ గౌడ్, యంజాల శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మేడ్చల్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
మేడ్చల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులు ఉదయం నుంచే చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు, చర్చిల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మేడ్చల్ పలు చర్చిల్లో నాయకుడు రామన్నగారి రాఘవేందర్‌గౌడ్ కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయ్ శతజయంతి వేడుకలు

**ధారూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ 101వ జయంతి సందర్భంగా ధారూర్ మండల కేంద్రంలోని కోట్‌పల్లి చౌరస్తా వద్ద గురువారం బిజెపి నాయకులు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి మండల అధ్యక్షులు రమేష్, సాయి గౌడ్, కృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగులపల్లి రోడ్డులో కాలుష్య నివారణకు చర్యలు

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచన
-కాలుష్యంపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన బస్తీవాసులు
-ప్రజలు సహకరించాలని కాలుష్యంపై నిర్లక్ష్యం వద్దని హెచ్చరిక



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ పట్టణంలోని నాగులపల్లి రోడ్డులో రోజురోజుకూ పెరిగిపోతున్న అనేకరకాలైన కాలుష్యంతో స్థానికప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రత్యేకంగా కలుసుకొని గోడు వెళ్ళబోసుకున్నారు. ఈసందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. కాలనీలకు చెందిన ఎమ్మార్వో నాను, చాకలి శ్రీను, చాకలి యాదయ్య, పరంజ్యోతి, సుజాత, అశోక్, మల్లేష్, అడ్వకేట్ అంజయ్య, రఘు తదితరులు ఎమ్మెల్యేకు పలు విషయాలను వివరించారు. నాగులపల్లి రోడ్డు ప్రాంతంలో ఉన్న నివాస ప్రాంతాల మధ్య కొందరు విచ్చలవిడిగా విద్యుత్ వైర్లను కాల్చి, వాటినుండి తీసిన కాపర్లతో కొందరు వ్యాపారులు చేస్తున్న పనులతో ప్రజలకు పొగ కాలుష్యం ఏర్పడి ఊపిరితిత్తులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఎన్నిసార్లు చెప్పినా వినకుండా విద్యుత్ వైర్లు కాల్చుతున్నారని, ఈ పొగ వల్ల కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. అదేవిధంగా జంతువులకు సంబంధించిన కళేబరాలు, వాటివ్యర్థాలను కూడా ఇళ్లమధ్య చల్లుతున్నారని దీనివల్ల అంటురోగాలు వ్యాపిస్తున్నాయని పారిశుధ్యం లోపించి పరిసరాలు కాలుష్యం అవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా కాలనీల మధ్య ముఖ్యమైన రహదారులకు, సర్వీస్ రోడ్లకు అడ్డంగా ఇబ్బందులు సృష్టిస్తున్నారని వీరిపై చర్యలు చేపట్టాలని బస్తీవాసులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సమస్యలు అనంతరం ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్ మున్సిపాలిటీలో ప్రభుత్వం పారిశుధ్య చర్యలు ముమ్మరంగా చేపడుతుందని ఎక్కడ పారిశుధ్యం లోపించినా, ఊరుకునే పరిస్థితి ఉండదని ప్రజలుకూడా సహకరించాలని సూచించారు. ప్రజలు కాలుష్యాన్ని నియంత్రించకుండా అగచాట్లకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తర్వాత తీసుకోవాల్సి ఉంటుందని అంతకన్నా ముందు ప్రజలే సహకరించి ఇలాంటివి మానుకోవాలని తప్పకుండా ప్రజలకు మంచి వాతావరణాన్ని కల్పించేలా అధికారులు చర్యలు తీసుకుంటారని వారికి ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.